జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

ఆదివారం | 20 | ఏప్రిల్ | 2025 • పేజీలు : 8

## చిన్ననాటి బడి.. ఓ మధుర జ్ఞాపకం

- విద్యా ప్రమాణాలు మెరుగు పరచడమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..
- ఎమ్మెల్యే జారే ఆది నారాయణ



**అశ్వారావుపేట, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** చిన్ననాడు మనం చదివే బడి ఓ మధుర జ్ఞాపకమని, ప్రతి ఒక్కరి జీవితంలో స్కూల్ డేస్ మరపురానివని, పదేళ్లు చదివే పాఠశాల విద్య ఎన్నో జీవిత పాఠాలను నేర్పుతుందని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. మండలంలో ఇందిరా బడిబాట కార్యక్రమంలో భాగంగా

మిగతా 2 లో...






## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో...

# పూర్తి ఏర్పాట్లు చేయాలి..

**రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి యాసంగి 2024-25 సీజన్ ధాన్యం కొనుగోలు చేస్తుందని, ఈ క్రమంలో కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కోరారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల కమిషనర్ డి. ఎస్. చౌహాన్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో యాసంగి వడ్ల కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ, త్రాగునీటి సరఫరా అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని, ఇందులో భాగంగా యాసంగి సీజన్ లో వరి ధాన్యం కొనుగోలు కొరకు రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. యాసంగి సీజన్ లో 70 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, రాష్ట్రంలో 8 వేల 329 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటి వరకు 8 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని తెలిపారు. ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, త్రాగునీరు, నీడ ఏర్పాట్లు చేయాలని, ఓ. ఆర్. ఎస్. ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని, అధికారులు గోదాములలో

మిగతా 2 లో...



## వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

- ఇదే స్ఫూర్తితో ఇతర ఖనిజాల ఉత్పత్తికి ముందడుగు
- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్
- అభినందనలు తెలిపిన సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల నేతలు

**కొత్తగూడెం సింగరేణి , ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** సింగరేణి ఇతర రాష్ట్రాల విస్తరణలో తొలి అడుగుగా ఒడిశా రాష్ట్రంలో నైనీ బొగ్గు గనిని విజయవంతంగా ప్రారంభించడం జరిగిందని, ఇదే స్ఫూర్తితో ఇతర రాష్ట్రాల్లో, ఇత ర దేశాల్లో మరిన్ని గనులు, ఇతర ఖనిజ ఉత్పత్తులను కూడా చేపట్టేందుకు సన్నద్ధంగా ఉన్నట్లు సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. నైనీ బొగ్గు గని ప్రారంభంతో సింగరేణి ఎక్కడైనా విస్తరించగలదన్న భరోసా, నమ్మకం అందరిలో కలిగిందన్నారు. నైనీ బొగ్గు బ్లాకును ప్రారంభించిన సందర్భంగా శనివారం హైదరాబాద్

మిగతా 2 లో...

## భారీగా గంజాయి పట్టివేత

- 216 ప్యాకెట్లలో 463.740 కేజీలు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరం నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని అగర్ మాల్వా ప్రాంతానికి అక్రమంగా తరలిస్తున్న 463.740 కేజీల నిషేధిత గంజాయిని అశ్వారావుపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ తెలిపిన వివరాలు ప్రకారం అశ్వారావుపేటలోని జంగారెడ్డిగూడెం రోడ్డులో గల లక్ష్మీ తులసి పేపర్ బోర్డు ఎదురుగా శనివారం ఉదయం ఎస్సై యయాతి రాజు తమ సిబ్బందితో వాహన తనిఖీలు చేస్తుండగా సుమారు ఉదయం 11గంటల సమయంలో ఎంపీ 09 హెచ్ హెచ్ 8811 నంబర్ గల లారీలో ముగ్గురు వ్యక్తులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయనగరంలో బయలుదేరి అశ్వారావుపేట మీదుగా మధ్యప్రదేశ్ లోని

మిగతా 2 లో...

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

- సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న
- క్రాంతినగర్ లో ఘనంగా పోషణపక్షం కార్యక్రమం
- కాలినడకన వెళ్లి పాల్గొన్న సీడీపీఓ లక్ష్మి ప్రసన్న, సూపర్ వైజర్ శారదా




**లక్ష్మిదేవిపల్లి, ఏప్రిల్ 19 , ప్రజాజ్యోతి :** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పౌష్టికాహారాన్ని అందించాలని ఐసీడీఎస్ సిడిపిఒ అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ ప్రాజెక్టు, రేగళ్ల సెక్టార్ గంగమ్మకాలనీ క్రాంతినగర్ అంగన్ వాడి కేంద్రం టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన పోషణ పక్షం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్వంచ ప్రాజెక్టు ఐసిడిఎస్ సీడీపీఓ లక్ష్మిప్రసన్న, రేగళ్ల సెక్టార్ సూపర్ వైజర్ శారద పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీడీపీఓ లక్ష్మిప్రసన్న మాట్లాడుతూ పోషణ పక్వాడా కార్యక్రమాలు ప్రతి అంగన్వాడి సెంటర్లో నిర్వహించడం జరుగుతుందని పిల్లలు వయసుకు తగిన బరువు, బరువుకు తగిన ఎత్తు లేకపోవడం వలన కలిగే నష్టాల గురించి తెలిపారు. పిల్లల్లో పోషణ లోపాన్ని అధిగమించడానికి బాలామృతం ఎంతగానో

మిగతా 2 లో...

## భద్రాచలం బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యుల నియామకం

**భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** సీనియర్ న్యాయవాది కృష్ణమాచారి కార్యాలయం లో భద్రాచలం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోట దేవదానం అధ్యక్షతన శనివారం జరిగిన సమావేశం లో బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా నియమిస్తూ తీర్మానం చేశారు. కె. శ్రీమన్నారాయణ కృష్ణకుమారి, వైఎస్సార్ శర్మ, దాగం ఆదినారాయణ, ధన్నాన రాము, తాత లలిత, అరుణ, పోకాల మోహన్ కృష్ణ, ఎంవి రమణ, భాస్కర్ రావు, కోర్సా కృష్ణర్జునరావు కుంచాల రమేష్, సాదనపల్లి సతీష్, సింగం శ్రీధర్, దనసిరి నరసింహమూర్తి, ఎం సంధ్యారాణిని ఈసి మెంబర్లుగా నియమించారు.

## నేడు భూ భారతిపై అవగాహన సదస్సు



**ఇల్లెందు, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ భారతిపై నేడు ఇల్లెందు మండలం బోజ్జాయిగూడెంలోని ఎస్ఎస్ గార్డెన్స్ లో నేడు ఉదయం 9:30 నుంచి అవగాహన సదస్సును నిర్వహించినట్లు శనివారం తహసీల్దార్ కోట రవికుమార్ తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ భూ భారతిపై పూర్తిస్థాయి అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ సదస్సుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## చిన్ననాటి బడి.. ఓ మధుర జ్ఞాపకం





(మొదటి పేజీ తరువాయి...)

మండలంలోని పలు గ్రామపంచాయతీలలోని ప్రభుత్వ పాఠశాలలను ఎమ్మెల్యే జారే సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల నిధులతో పాఠశాలల్లో కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసి పాఠశాలలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసి విద్యార్థులకు అత్యాధునిక విద్యను అందించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. ఇందిరా బడిబాట కార్యక్రమం ద్వారా విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఇంగ్లీష్ మీడియంలో నాణ్యమైన విద్యను అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం ద్వారా రుచికరమైన భోజనం అందిస్తున్నామని, మంచి భోజనం అందించేందుకు నిధులు కూడా పెంచామన్నారు. పాఠశాలలు పునః ప్రారంభం అయ్యే సమయానికి అవసరమైన మరమ్మతులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి డా. ప్రదీప్ కుమార్, ఎంఈఓ ప్రసాద్ , ఆర్ఐ పద్మావతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి ప్రమోద్, పల్లేల రామ లక్ష్మయ్య, దుర్గారావు, నాగకిషోర్, ఫణి పలువురు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పూర్తి ఏర్పాట్లు చేయాలి..

- **రాష్ట్ర నీటి పారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**

(మొదటి పేజీ తరువాయి...)



ఉన్న సన్న బియ్యం నిల్వలను పరిశీలించాలని, నాణ్యత పరిశీలించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగునీటి ప్రాజెక్టుల నుండి తరలించడానికి మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని తెలిపారు. ఐ డి ఓ సి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, స్థానిక సంస్థల అతను కలెక్టర్ విద్యాచందన తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కొనుగోలు కేంద్రాల వద్ద అన్ని ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని చౌకధరల దుకాణాల ద్వారా అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వేసవిలో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు వాటర్ ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా నీటి పారుదల శాఖ ఈ ఈ అర్జున్ రావు , మిషన్ భగీరథ ఈఈ లు తిరుమలేష్, నలిని, పౌరసరఫరాల శాఖ అధికారులు త్రినాథ్ బాబు, రుక్మిణి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదలకు పౌష్టికాహారం అందించాలి

(మొదటి పేజీ తరువాయి...)



ఉపయోగపడుతుందని, అలాగే గర్భిణీలు నార్మల్ డెలివరీ కోసం ప్రయత్నం చేయాలని, పుట్టిన గంటలోపు ముర్రుపాలు పిల్లలకు తాగించాలన్నారు. నిత్య జీవితంలో మిల్లెట్స్ ప్రాముఖ్యత గురించి తెలియచేసి మహిళలు, గర్భిణులు పోషక విలువతో కూడిన ఆకుకూరలు, చిరుధాన్యాలు,పండ్లు తీసుకోవాలన్నారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా రక్తహీనతను నివారించవచ్చునన్నారు. ఇంట్లో ఆరోగ్యకరమైన ఆహారం ఎంపికలను ప్రోత్సహించాలని స్థానికంగా ఇప్ప పువ్వు వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని వాటిని కూడ తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలని వారికి సూచించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ ద్వారా అందుతున్న సదుపాయాలు, పౌష్టికాహార సరుకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేసి, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు.

### ఎంతో విన్నా ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నా : సీడీపీఓ

తాను ఇక్కడికి,రాకముందు రేగళ్ల పరిధిలోని క్రాంతి నగర్ అంగన్వాడి గురించి ఎంతో విన్నానని గతంలో ఈప్రాంతం ఎలా ఉండేది ఇక్కడ అంగన్వాడి కేంద్రం ఏర్పడిన తర్వాత టీచర్ జ్యోతి ఆధ్వర్యంలో ఎంతగా అభివృద్ధి చెందిందన్న విషయాన్నితాను పేపర్లలో చదివానని, హైదరాబాద్లో కూడా ట్రైనింగ్ సమయంలో క్రాంతినగర్ ప్రస్తావన వచ్చిందన్న ఆమె నేడు ఇదే ప్రాంతానికి సిడిపిఓగా వచ్చి ఇక్కడ ప్రజల్లో వచ్చిన మార్పుని ప్రత్యక్షంగా చూస్తున్నానని ఎంతో శ్రమకోర్చి అంగన్వాడి టీచర్ జ్యోతి వీరితో మమేకమైన తీరుని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సెంటర్స్ టీచర్స్, ఆయాలు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఏ ఎల్ ఎస్ ఎం సి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీగా గంజాయి పట్టివేత

(మొదటి పేజీ తరువాయి...)



అగర్ మాల్వా ప్రాంతానికి ప్రభుత్వ నిషేధిత గంజాయిని తరలిస్తున్నట్లుగా ముందస్తుగా నమ్మదగిన సమాచారం మేరకు ఆ వాహనాన్ని ఆపిన పోలీసులు తనిఖీ చేయాగ 216 గంజాయి ప్యాకెట్లను గుర్తించారు. ఆ లారీలోని వ్యక్తులను విచారించగా తమ పేర్లు ముఖేష్ సూర్య వంశీ, రాజేష్ గుల్జార్, సాలగ్రామ్ అని చెప్పారన్నారు. ముఖేష్ సూర్యవంశంకి శంకర్ సింగ్ అనే వ్యక్తి ద్వారా రూ . 5లక్షలకు గంజాయి రవాణా డీల్ వచ్చిందని, సోమనాథ్ అనే వ్యక్తి గంజాయి సప్లై చేస్తాడని, అట్టి గంజాయిని మధ్యప్రదేశ్ లోని అగర్ మాల్వా ప్రాంతానికి చెందిన ఠాగూర్ అనే వ్యక్తికి గంజాయిని జాగ్రత్తగా తరలించేలా డీల్ కుదుర్చుకున్నట్లు నేరం అంగీకరించారన్నారు. 216 ప్యాకెట్లలోని సుమారు రూ.2కోట్ల 31లక్షల 87వేల రూపాయల విలువగల 463.740కేజీల నిషేధిత గంజాయిని,నిందితులు ఉపయోగించిన 6 సెల్ ఫోన్ లను పంచనామా ద్వారా స్వాధీనం పరుచుకున్నామన్నారు. పట్టుబడిన నిందితులతో పాటు దీనికి సంబంధించిన మొత్తం 6 మంది వ్యక్తులపై కేసు నమోదు చేసి వీరందరినీ రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించడం జరిగిందని సీఐ కరుణాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు యయాతి రాజు,సాయి కిషోర్ రెడ్డి,రామ్మూర్తి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యాపార విస్తరణ దిశలో సింగరేణి తొలి అడుగు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి...)

సింగరేణి భవన్ లో అధికారులు, ఉద్యోగులు, కార్మిక సంఘాల నాయకులు సీఎండీ ఎన్.బలరామ్ కు అభినందనలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ నైనీ బొగ్గు బ్లాకు సాధన వెనుక రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో పాటు, కేంద్ర బొగ్గు శాఖ మంత్రి, ఒడిశా రాష్ట్ర ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే, వివిధ శాఖల అధికారుల సహకారం ఉందని, తాను ఈ ప్రక్రియలో సమన్వయ బాధ్యతను స్వీకరించడం ఒక అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. తొమ్మిదేళ్ల సుదీర్ఘకాలంలో అనేక మంది మాజీ సింగరేణి అధికారులు కూడా తమ వంతుగా కృషి చేశారని వారికి అభినందనలు తెలిపారు. సింగరేణి సంస్థ ఇకపై కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ గానే కాకుండా ఇతర ఖనిజాల ఉత్పత్తి సంస్థగా కూడా ఎదగనున్నదని, థర్మల్ విద్యుత్తుతో పాటు, పునరుత్పాదక విద్యుత్తు రంగంలో కూడా విస్తరించనున్నదని తెలిపారు. ప్రాతినిధ్య కార్మిక సంఘం సెక్రటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల కమిటీ ఛైర్మన్ జనక్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం జనరల్ సెక్రెటరీ రాజకుమార్ మాట్లాడుతూ నైనీ సాధనలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో పాటు ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక కృషి ప్రశంసనీయమని, ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వీడియో సమావేశంలో అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారుల సంఘం నాయకులు, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు, సీ.ఎం.ఓ.ఏ.ఐ ప్రతినిధులు కూడా నైనీ బొగ్గు గనిని సింగరేణి సాధించటం ఒక చారిత్రక ఘట్టమని, దీనిలో ఛైర్మన్ కృషి ఎంతో ఉందని ప్రశంసలు కురిపించారు. ఈ సమావేశంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్ ) ఎస్.డి.ఎం.సుభాని నైనీ బొగ్గు గని నుండి తీసిన తొలి బొగ్గు పెళ్ళతో ఛైర్మన్ ఉన్న చిత్రపటాన్ని జ్ఞాపికగా బహూకరించి శాలువతో సన్మానించారు. ఈ సమావేశంలో కొత్త గూడెం నుంచి సంస్థ డైరెక్ట ర్ (ఈ అండ్ ఎం ) స త్య నారాయ ణ రావు, డెరెక్ట ర్ (ఆప రేష న్స్) ఎల్.వి.సూర్యనారా య ణ రావు, డెరెక్ట ర్ (పి.పి అండ్ పా ) వెంక టేశ్వ ర్లు, జి.ఎం. (సీపీపీ) మ నోహ ర్, కార్పోరేట్ విభాగాల అధిప తులు, హైద రాబాద్ సింగ రేణి భ వ న్ నుంచి జీఎం (మార్కెటింగ్ ) ఎన్.వి.రాజ శేఖ ర్ రావు ఆయా ఏరియాల జీ.ఎం లు పాల్గొన్నారు.

# సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా..

- గర్భిణీలు మంచి పోషకాహారం తీసుకోవాలి
- ఆరోగ్యకరమైన సమాజం అవసరం... ఎమ్మెల్యే జారే



**అశ్వారావుపేట, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా గర్భిణీలు, బాలింతలు మంచి పోషకాహారం తీసుకోవాలని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శనివారం పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు అంగన్వాడి కేంద్రాలలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ స్థానిక ఐసిడిఎస్ అధికారులు గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే మాట్లాడుతూ పౌష్టికాహారం లోపించడం వలన ఆరోగ్య సమస్యలు వస్తాయని అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులతోపాటు గర్భిణీలు బాలింతలకు ప్రభుత్వం మంచి పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ హాస్పటల్ లో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, కాన్పుల కోసం కూడా ప్రభుత్వ హాస్పిటల్స్ కే వెళ్లాలని సూచించారు. ఐసిడిఎస్ అధికారులు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం లోపం తలెత్తినట్లయితే ఆరోగ్యం పై ఎలాంటి ప్రభావం చూపుతుందో మరింత అవగాహన కల్పించాలన్నారు. గర్భిణీలు, బాలింతలు చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా రక్తహీనతతో ఇబ్బంది పడాల్సిన అవసరం ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ముత్తమ్మ , సూపర్వైజర్ సౌజన్య, విజయలక్ష్మి, పోషణ అభియాన్ బిసి శ్రీకాంత్, ఏఎన్ఎంలు, అంగన్వాడి టీచర్లు, పలువురు ఆశా కార్యకర్తలు ,అంగన్వాడీ ఆయాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిర్మాణ కార్మికులను ఆర్టిజన్లుగ గుర్తించాలి



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి :**పాల్వంచ కే టీపీఎస్ 5,6,. దశల నిర్మాణ సమయంలో ఆక్కడ నిర్మాణ కార్మికులుగా పనిచేసిన 450 మందిని ఆర్టిజన్లుగా గుర్తించాలని నిర్మాణ కార్మికులు 25 రోజులుగా నిరసన నిరాహారదీక్షలు చేస్తున్నారు. తమలో ఎంతో మందికి అర్హత ఉన్న తమను కాదని సంబధం లేని, అర్హత లేని ఎంతో మందికి ఆర్టిజన్లుగా యాజమాన్యం అవకాశం కల్పించడం బాధాకరమన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశం లో వసంత, సోనా, పద్మ, విజయ, లక్ష్మి పాల్గొన్నారు.

## జియం ఆఫీస్ ఎదుట జెకె ఓసి నిర్వాసితుల ధర్నా

- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి




**ఇల్లెందు, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** పట్టణంలో జెకె ఓసి విస్తరణలో భాగంగా ఆనాడు ప్యాకేజీ అందక నష్టపోయిన నిర్వాసితులకు సింగరేణి యాజమాన్యం నిర్వాసితులలో కొంత మందికి జెకె క్వార్టర్స్ లో నివాసం కొరకు ఇచ్చిన క్వార్టర్స్ ను ఖాళీ చేయించి కూల్చడానికి చేస్తున్న ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం సిపిఎం ఇల్లందు మండల కమిటీ ఆధ్వర్యంలో ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిఎం కు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి మాట్లాడుతూ జెకె ఓసి విస్తరణలో నష్టపోయిన వారికీ ఎటువంటి ఆధారం చూపించకుండా ఇచ్చిన క్వార్టర్స్ నుండి బలవంతంగా పంపించి వేయాలని సింగరేణి అధికారులు చూస్తున్నారన్నారు. ఆనాటి ఆర్డీఓనే స్వయంగా ఇచ్చిన స్థలలు కేటాయించిన పట్టాలను చెల్లవని, ఇవి తాము ఇచ్చిన పట్టాలు కావని, నకిలీ పట్టాలు అని అధికారులు అనడం హాస్యాస్పదంగా ఉందని పేర్కొన్నారు. పట్టాలు ఇచ్చిన అధికారులే నకిలీ పట్టాలు అనడం పలు అనుమానాలకు దారి తీస్తుందని తెలిపారు. నిర్వాసితులు కొద్దీ మంది మాత్రమే ఉన్నారనే ఆలోచనతో అధికారులు పట్టించుకోకుండా భయపెట్టి, బెదిరించి బయటకు పంపాలని చూస్తున్నారని నిర్వాసితులందరికి సిపిఎం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిన తర్వాతనే ఖాళీ చేయించాలని లేని పక్షం లో ఆందోళనలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ఆనాడు ప్యాకేజీ విషయంలో అనేక అవకతవకలు జరిగాయని, ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. నిర్వసితులందరికి పూర్తి స్థాయిలో న్యాయం జరిగే వరకు పోరాడుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, వజ్జ సురేష్, జెకె ఓసి నిర్వసితులు అశోక్ పాసి, సరస్వతి పాసి, లలిత, చంద్రకళ, సుభద్ర, పార్వతి పాసి, కిషోర్, బాబూలాల్ పాసి, అనిల్, కుమారస్వామి, ఎల్లమ్మ, నర్సయ్య, లావణ్య, రేణుక తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండిని ఢీ కొట్టిన బైక్

- ఒకరు మృతి



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి:** ఎద్దుల బండిని వెనకనుంచి బైక్ ఢీకొని ఒకరు మృతి చెందిన సంఘటన శనివారం బూర్గంపహాడ్ మండలం లో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఏపీ లోని ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం సీతారామ నగరం గ్రామానికి చెందిన కొమ్ము నాగేశ్వరరావు, రాజేశ్వరి దంపతులు సారపాక నుండి ద్విచక్ర వాహనంపై ఇంటికి వస్తుండగా బూర్గంపాడు కొల్లు చెరువు వద్ద ఎద్దుల బండిని వెనకనుంచి ఢీకొట్టడంతో నాగేశ్వరరావు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో హుటా హుటిన నాగేశ్వరావును భద్రాచలం ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యం లో మృతిచెందాడు. మృతుని భార్య రాజేశ్వరి ఫిర్యాదు మేరకు బూర్గంపాడు ఎస్సై రాజేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## నదిలో స్నానానికి దిగి మృత్యు వాత పడ్డ స్థానిక బాలుడు



**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** ప్రమాదవశాత్తు నీటిలో మునిగి బాలుడు మృత్యువాత పడ్డ సంఘటన భద్రాచలంలో చోటుచేసుకుంది. స్థానిక ముదిరాజ్ బజారుకు చెందిన హర్షవర్ధన్ (15) అనే 8 వ తరగతి విద్యార్థి శనివారం సాయంత్రం తన కుటుంబ సభ్యులతో కలిసి బట్టలు ఉతికేందుకు గోదావరికి వచ్చాడు. ఈ క్రమంలో స్నానం చేసేందుకు నదిలో దిగి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతి చెందాడు. నదిలో మునిగి మృతి చెందిన హర్షవర్ధన్ మృతదేహాన్ని కరుకు ప్రసాద్ నేతృత్వంలోని గజ ఈతగాళ్ళ బృందం వెలికి తీశారు. మృతి చెందిన బాలుడిని చూసి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా రోదిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## వెదురు సాగు పై అవగాహన కల్పించాలి

- సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత





**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** జిల్లాలో వెదురు సాగుపై రైతులకు అవగాహన కల్పించి, వెదురు సాగు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాల యం సమావేశం మందిరంలో జిల్లాలోని ఉమెన్ ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, సీఈవోలు, జిల్లా సమాఖ్య సభ్యులు , ఏపీఎం లతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి సెర్ప్ ఫార్మా డైరెక్టర్ రజిత సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు జరిగిన మిర్చి కొనుగోలు వివరాలను డైరెక్టర్ రజిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎఫ్ పీసీల ద్వారా ఇప్పటివరకు సుమారు ఒక కోటి రూపాయల టర్నోవర్ చేశారని ఇంకా టర్నోవర్ పెంచాలని అధికారులకు సూచించారు. గుండాల ములకలపల్లి చంద్రుగొం డ మండలంలో వెదురు రైతులకు గుర్తింపు ఆన్లైన్ నందు డేటా ఎంట్రీ గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో రైతులకు వెదురు సాగు వల్ల కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. సమీకృత వ్యవసాయం గురించి రైతులకు అవగాహన కల్పించాలని, నాచురల్ ఫార్మిం గ్ సీఆర్పీల పనితీరు పై ఈ సమావేశంలో చర్చించారు. మునగ సాగు , మునగాకుల సేకరణ గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎఫ్ పి సి కోఆర్డినేటర్ శ్రీనివాస్, టిపిఎం ఫార్మా వెంకయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సత్తా చాటిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు







**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు శుక్రవారం విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ 2025 ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించి మరోసారి సత్తా చాటారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన ఎండి సన ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 27 851 సాధించి జిల్లాలోనే అగ్రస్థానంలో నిలిచారు. మోత్కూరి శ్రీ తేజ 35 828 ర్యాంకు సాధించి సత్తా చాటగా, కొవ్వూరు జాహ్నవి సైతం ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరి లో 44 598 ర్యాంకులు సాధించి అగ్రగామిగా నిలిచారు. ఈ సందర్భంగా లిటిల్ ఫ్లవర్స్ విద్యా సంస్థల ఆవరణలో జరిగిన అభినందన సభలో విద్యా సంస్థల డైరెక్టర్ మాగంటి శ్రీనివాస ప్రసాద్ బాబు, కళాశాల డైరెక్టర్ మాగంటి రమేష్ బాబు మాట్లాడు తూ మొదటి దశ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు శుక్రవారం విడుదల చేసిన ఫలితాలలో సైతం సత్తా చాటి భద్రాద్రి కొత్తగూ డెం జిల్లాలోని అగ్రస్థానంలో నిలిచారని కొనియాడారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతో పాటు నిరంతర పరివేక్షణ వ్యక్తిగత శ్రద్ధతో ప్రతి సంవత్సరం జిల్లాలోనే అత్యుత్తమ ఫలితాలను లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు సాధిస్తున్నారని స్పష్టం చేశారు. ఈ ఫలితాలతో తమపై ఉన్న బాధ్యత మరింత పెరిగిందని భవిష్యత్తులో మరిన్ని మంచి ఫలితాలు సాధించి ఈ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమైన విద్యను అందించడమే లక్ష్యంగా పని చేస్తామని ఈ సందర్భంగా వారు హామీ ఇచ్చారు. అనంతరం ర్యాంకులు సాధించిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## జేఈఈ మెయిన్స్ లో మెరిసిన బ్రిలియంట్ విద్యార్థిని





**బూర్గంపహాడ్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** జేఈఈ మెయిన్స్ ఫలితాలలో సారపాక బ్రిలియంట్ కళాశాల విద్యార్థిని బి.సంయుక్త ఆల్ ఇండియాలో 7940 వ ర్యాంక్ తో సారపాక స్థాయిని జాతీయ స్థాయిలో నిలిపి కార్పోరేట్ కాలేజ్ లకు ధీటుగా సారపాకలో ఎవరూ సాధించని ర్యాంక్ ను సాధించి అడ్వాన్స్ లో అర్హత సాధించి అందరిని అబ్బుర పరిచింది.ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్, నంది అవార్డు గ్రహీత డాక్టర్ బిఎన్ఆర్ బి.సంయుక్త కి స్వీట్స్ తినిపించి అభినందించారు.అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ.. ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక, భద్రాచలం వంటి ప్రాంతాల నుండి ఎంసెట్, నీట్, మెయిన్స్ లలో ర్యాం క్ లు సాధించడమే లక్ష్యంగా బ్రిలియంట్ విద్యాసంస్థ ముందుంటుందని రాబోయే రోజుల్లో కూడా ఇలానే జేఈఈ మెయిన్స్ లో ఆల్ ఇండియా ర్యాంక్ లు సాధించి విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం అవుతాము అని తెలియజేశారు. బ్రిలియంట్ విద్యా సంస్థల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరియా అధికారులతో సీఎండి వీడియో కాన్ఫరెన్స్



**ఇల్లెందు, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** నైనీ ఓపెన్ కాస్ట్ గని ప్రారంభంపై అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, అధికారులు, యూనియన్ ప్రతినిధులతో శనివారం సి అండ్ ఎండి బలరాం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సి అండ్ ఎండి మాట్లాడుతూ చరిత్రలో ఈ ఆర్థిక సంవత్సరం నుండి ఎన్నడూ లేని విధంగా తెలంగాణలోనే కాకుండా ఒరిస్సా రాష్టంలో నూతన ఉపరితల గని ప్రారంబిస్తున్నామన్నారు. నైనీ ఓపెన్ కాస్ట్ గనిలో 10 మీటర్ దగ్గర బొగ్గును చూసి చాలా ఆనందంగా ఉందని తెలిపారు. నైనీ బ్లాక్ నుండి బొగ్గ ఉత్పత్తి ఈ ఏడాది నుండి మొదలు కావడంపట్ల సంస్థ డైరెక్టర్లకు, అన్ని ఏరియాల జిఎంలు, విభాగ అధిపతులు, యూనియన్ ప్రతినిధులు, సంస్థ కార్మికులకు శుభాకాంక్షల తెలిపారు. అనంతరం ఈ ఆర్థిక సంవత్సరానికి బొగ్గు ఉత్పత్తి రవాణా నిర్దేశించిన లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని, అన్ని ఏరియాలు తమకు కేటాయించిన లక్ష్యాలను సాధించడానికి ఖచ్చితమైన ప్రణాళికతో ముందుకు పోవాలని సూచించారు. ఇల్లందు ఏరియా జిఎం వి.కృష్ణయ్య, అధికారుల సంఘం అధ్యక్షులు శివ ప్రసాద్, గుర్తింపు సంఘం జనరల్ సెక్రటరీ కె. సారయ్య, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జే. వెంకటేశ్వర్లు, ఏజిఎం (ఐఇడి) యం. గిరిధర్ రావు, కోయగూడెం పిఓ గోవిందరావు, జెకె ఓసీ పిఓ కృష్ణ మోహన్ డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల్లో విద్యార్థులు హోమ్ వర్క్ చేసుకునేందుకు నోటు పుస్తకాల పంపిణీ



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆధ్వర్యంలో ఐ టి సి సారపాక సహకారం తో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో 3, 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వేసవి సెలవుల్లో విద్యాభ్యాసన కొనసాగటం కోసం నోటు పుస్తకాలను అందజేయగా వాటిని శనివారం పాల్వంచలోని బొల్లోరు గూడెం లో గల టెక్స్ట్ బుక్స్ కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి ఏ. శ్రీరామ్ మూర్తి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేశారు. పాల్వంచ, అర్బన్, మండలం లోని 62 ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో – 3, 4, 5 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవటం కోసం 3468 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి రెండు డబల్ రూల్, సింగల్ రూళ్ళ పుస్తకాలను పంపిణీ చేయడం చేశారు. ఎంఈఓ మాట్లాడుతూ... ఇప్పుడు ఇచ్చే నోటు పుస్తకాలతో పాటు ఈనెల 23వ తేదీన విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా ఆయా పాఠశాలలో పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆ సమావేశంలో విద్యార్థులకు 3 వతరగతి వారికి 4 వ తరగతి కి సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్ టెక్స్ట్ పుస్తకాలు, 4 వ తరగతి వారికి 5 వ తరగతి తెలుగు, ఇంగ్లీష్ టెక్స్ట్ పుస్తకాలు, అలాగే 5వ తరగతి వారికి 6వ తరగతి తెలుగు, ఇంగ్లీష్ టెక్స్ట్ పుస్తకాలు ,వీటితో పాటు ఏవైనా రెండు తెలుగు కథల పుస్తకాలు, రెండు ఇంగ్లిష్ కథల పుస్తకాలను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ పుస్తకాలను విద్యార్థులు ఇంటికి తీసుకు వెళ్లి వేసవి సెలవులలో రోజుకి 2 లేదా 3 పేజీలు మనం ఇచ్చిన పాఠ్య పుస్తకాలు/కథల పుస్తకాలు చూసి నోటు పుస్తకాలలో విద్యార్థుల తల్లిదండ్రులు రాయించాలని, వేసవి సెలవుల అనంతరం పాఠశాలకు వచ్చేసరికి ఈ రెండు నోటు పుస్తకాలు పూర్తిగా నిండి ఉండేటట్లుగా పిల్లలకు, తల్లిదండ్రులకు చెప్పి పిల్లల కే రాయించి పాఠశాలలకు తీసుకుని రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు విద్యార్థుల తల్లిదండ్రులతో ఫోన్లో మాట్లాడి సూచనలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ తరగతుల ఆర్పి రాజశేఖర్, భవాని శేఖర్, భూక్య శ్రీనివాస్, బాదావత్ శ్రీనివాస్, ఆదినారాయణ, లచ్చిరాం, సిఆర్పిలు ప్రభాకర్, శ్రీనివాస్, చందర్లాల్, గంగరాజు, కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమే

- పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయం
- అన్ని నిత్యావసరాలు రేషన్ షాపుల ద్వారా అందించాలి
- రేషన్ షాపుల నిర్వహనను అధికారులు నిత్యం పర్యవేక్షించాలి
- పేదింట్లో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం చేసిన కూనంనేని



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** సన్న బియ్యం పథకం అమలు ప్రభుత్వానికి సాహసమేనీ, పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు పూనుకోవడం అభినందనీయంనీ కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని బాపూజీ నగర్ లో సన్నబియ్యం లబ్దిదారుని ఇంట్లో అధికారులు, నాయకులతో కలిసి ఎమ్మెల్యే కూనంనేని భోజనం చేశారు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం అభినందనీయంనీ అన్నారు. రేషన్ షాపుల నిర్వహణను అధికారులు నిత్యం పర్యవేక్షించాలినీ సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ వివేక్, మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, సీపీఐ, కాంగ్రెస్ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, ముత్యాల కిరణ్ కుమార్, వైయస్ గిరి, బట్టు మురళి, విజయ్, రాంబాబు, హెచ్ మధు, ఆది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జైబాపు, జై భీం, జై సంవిధానం రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ కార్యక్రమం

- ముఖ్యఅతిథిగా వైరా శాసనసభ్యులు మాలోత్.రాందాస్ నాయక్




**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** కేంద్ర ప్రభుత్వం బీజేపీ పాలకులు దేశంలో భారత రాజ్యాంగం స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయుటకు చేయని ప్రయత్నం చేస్తున్నారని, సూర్య చంద్రులు ఉన్నంతకాలం భారతదేశంలో గాంధీజీ ఐడియాలజీని, డా. బిఆర్ అంబేద్కర్ చే రచించబడిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉన్నంతకాలం ఎవరూ మార్చలేరని రాందాస్ నాయక్ చెప్పారు. తూము చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి హాజరైన కార్యకర్తలతో రాజ్యాంగ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జై బాపు, జై భీం, జై సంవిధానం, లక్ష్మి దేవిపల్లి మండల ఇంచార్జీ దళ్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూచిపూడి జగన్, ఏనుగుల అర్జున్ రావు, ఎల్లావుల పాపారావు, పూణెం శ్రీనివాస్, జిల్లా మైనార్టీ కార్యదర్శి గౌస్ పాషా, బలరాం నాయక్, బండ వెంకటేశ్వర్లు, ముద్దంగుల శేఖర్, గోలి శ్రీను, ఈశ్వర్, తరాల కుమార్, బుర్ర రామారావు, చంద్రారెడ్డి, ఏనుగుల వెంగళరావు, సతీష్ ఆర్.ఎం.పి, ప్రభాకర్ రెడ్డి, గౌరీ శంకర్, ఆకుతోట ఆంజనేయులు, బుర్ర వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పథకం..
# ప్రజల ఆరోగ్యానికి వరం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



**బూర్గంపహాడ్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందిన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ఒక వరం లాంటిదని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బూర్గంపాడు మండలానికి చెందిన 34 మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా, ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ యూత్ నాయకులు భజన ప్రసాద్, మణుగూరు మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పొదెం వీరయ్య

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి):** భద్రాచలం పట్టణంలో, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు తెలంగాణ రాష్ట్ర పీసీసీ జనరల్ సెక్రెటరీ, భద్రాచల నియోజకవర్గ కోఆర్డినేటర్ ప్రమోద్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం పాత మార్కెట్ మహాత్మ గాంధీ కూడలి నుండి అంబేద్కర్ కూడలి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు పాదయత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనది గా ప్రపంచం లోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు, అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు.

# సెక్టర్-3 సింగరేణి హైస్కూల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు

- ధ్రువీకరణ పత్రం జారీ చేసిన సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్
- సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ ప్రత్యేక చొరవతో పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి
- ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభం




**కొత్తగూడెం సింగరేణి, ఏప్రిల్19, ప్రజాజ్యోతి :** సింగరేణి ప్రాంతంలో కార్మికుల పిల్లలకు సెంట్రల్ సిలబస్ తో కూడిన విద్యను అందించాలన్న ఉద్దేశంతో సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ తీసుకున్న ప్రత్యేక చొరవతో సత్ఫలితానిచ్చింది. రామగుండం -2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ సెక్టర్-3 పాఠశాలలో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతి మంజూరు అయింది. ఈ మేరకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ శాఖ నుండి ఆ పాఠశాలకు అఫ్లికేషన్ ను మంజూరు చేస్తూ ఏప్రిల్ 19వ తేదీన సర్టిఫికెట్ జారీ అయింది. సింగరేణి విద్యాసంస్థల్లో విద్యా ప్రమాణాలు పెంపొందించాలన్న ఉద్దేశంతో ఏడాది క్రితం సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ సీ.బీ.ఎస్.ఈ వారిని సంప్రదించారు. సింగరేణి పాఠశాలలు అన్ని రకాల సౌకర్యాలతో, ల్యాబ్ లు, క్రీడ మైదానాలు విశాలమైన తరగతి గదులు వంటి వసతులతో ఉన్నాయని, తగిన అర్హతలు గల బోధనా సిబ్బంది కూడా ఉన్నందువల్ల కార్మికుల పిల్లలకు ఉన్నత స్థాయి విద్యను అందించేందుకు ఈ పాఠశాలల్లో సీ.బీ.ఎస్.ఈ బోధనకు అనుమతించాలని కోరారు. దీనిపై సీ.బీ.ఎస్.ఈ అధికారుల బృందం రామగుండం-2 ఏరియాలో గల సింగరేణి హైస్కూల్ ను గత ఏడాది డిసెంబర్ లో, ఈ ఏడాది ఫిబ్రవరి లో సందర్శించి అక్కడ గల వసతుల్ని పరిశీలించారు. సీ.బీ.ఎస్.ఈ బోధనకు ఈ పాఠశాల అనుకూలంగా ఉందని గుర్తించారు.ఈ నేపథ్యంలో మంగళవా రం నాడు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ ఈ పాఠశాలకు తమ అఫ్లియేషన్ (3630560) మంజూరు చేస్తూ సర్టిఫికేట్ ను జారీ చేసింది. 1వ తరగతి నుంచి 8వ తరగతి వరకు సీబీఎస్ఈ తరగతులకు అనుమతులు ఇచ్చింది. దీంతో ఈ విద్యాసంవత్సరం నుంచి ఇక్కడ సీ.బీ.ఎస్.ఈ విద్యాబోధన ప్రారంభం కానుంది. సీ.బీ.ఎస్.ఈ బోధనతో సింగరేణి పాఠశాలలకు పూర్వవైభవం చేకూరనున్నదని కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సింగరేణి కాలరీస్ అభివృద్ధి కోసమే కాకుండా ఈ ప్రాంతంలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించేందుకు ఆయన ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రానున్న రోజుల్లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రాంగణంలోనూ సీబీఎస్ఈ పాఠశాలను నెలకొల్పేందుకు చర్యలు తీసుకోనున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు.

## ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం



**టేకులపల్లి, ఏప్రిల్ 19,ప్రజాజ్యోతి :** మండలంలోని కొండంగుల బోడు అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ తార ఆధ్వర్యంలో శనివారం ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమని నిర్వహించారు. గర్భవతి స్త్రీలకు సీమంతం కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మించిన రెండేళ్ల వరకు జాగ్రత్తగా ఉండి పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారు అని తెలిపారు. గర్భిణి, బాలింతలకు పరిసరాల పరిశుభ్రత పోషక విలువలతో ఉన్న ఆహారం తీసుకుంటే రక్తహీనత తగ్గుతుందని వారు తెలిపారు. ఇంకా మహిళలు చిరుధాన్యాలు వాడడం వల్ల కూడా రక్తహీనత తగ్గుతుందని తెలియజేయడం జరిగింది. ఆరు నెలలు దాటిన పిల్లలకు పోషకాహారం పై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అంగన్వాడి పిల్లలకు, తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్ బుజ్జి, వెన్నెల సంధ్యారాణి, రాధా, విజయ అరుణకుమారి, సరిత, సోనీ, చంద్రకళ, సాల్కి, బాయ్ కోటమ్మ, కళావతి, అంగనవాడి హెల్పర్స్ కళావతి, కౌసల్య, గ్రామ పెద్దలు, తల్లులు, పిల్లలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

## దశలవారీగా లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు : కమిషనర్



**ఇల్లెందు, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి:** ఇల్లెందు మున్సిపాలిటీ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికపై వార్డు కమిటీ సభ్యులు, అధికారుల తో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. శనివారం స్థానిక అయిత ఫంక్షన్ హాల్ లో కమిటీ సభ్యులకు అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మొత్తం 1920 ఉంది లబ్ధిదారులు ఎంపికయ్యారన్నారు. మొదటి విడుతలో నిరుపేదలైన 230 మందిని ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కమిటీ సభ్యులు, అధికారులు లబ్ధిదారులకు ఇండ్లపై సలహాలు, సూచనలను అందించాలని, మిగతా వారికి దశలవారీగా అందించినట్లు తెలపాలని సూచించారు. ఇండ్ల ఎంపిక పారదర్శకంగా అర్హులకు మాత్రమే కేటాయించిన విషయం తెలియపరచాలని పేర్కొన్నారు. ఎంపికైన వారందరికీ దశలవారీగా ఇండ్ల నిర్మాణం జరగనున్నట్లు వివరించాలని సూచించారు. ఇదిలా ఉంటే వార్డుకు కనీసం 20 మంది లబ్ధిదారులకైనా మొదట విడుదల కేటాయించాలని పలువురు నాయకులు కమిషనర్ ను కోరారు. ఈ సమావేశంలో మేనేజర్ యాకూబ్ షావలి, మున్సిపల్ సిబ్బంది, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## చదువులతల్లికి అండగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టు

- ఏఎస్పీ చేతులమీదుగా రూ.22వేలు ఆర్థికసాయం అందజేత




**భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** అశ్వాపురం మండలం చింతిర్యాల గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని శెట్టి సింధుకు చదువుకోవాలన్న ఆకాంక్ష...తపన ఉన్నా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. తల్లిదండ్రులు రోజూ కూలీపనులకు వెళుతూ జీవనం సాగిస్తున్నారు. విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టును ఆశ్రయించగా దాతల సహకారంతో ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ చేతులమీదుగా నిరుపేద విద్యార్థిని బీఎస్సీ చదువు నిమిత్తం రూ.22 వేలను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఈ సాయం అందించడం పట్ల మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్టు బాధ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ పేదవిద్యార్థిని చదువు కోసం సహాయం అందించిన ట్రాఫిక్ ఎస్సై మధును కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకులు కొప్పుల మురళి, ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, కోమటిరెడ్డి చైతన్య, జయరాం, నాగరాజు, బూరం నవీన్, కిషోర్, మహ్మద్ సిందా, జాబిల్లి ఆసుపత్రి నిర్వాహకులు ఫణి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 19(ప్రజాజ్యోతి ) :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలికి ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## అఖిల భారత కిసాన్ జాతీయ సమితి సభ్యులుగా ముత్యాల విశ్వనాథం ఎన్నిక

- ఘనంగా సత్కరించిన సిపిఐ టిడిపి కాంగ్రెస్ నాయకులు



**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** అఖిల భారత కిసాన( ఏఐకేఎస్) 30వ జాతీయ మహాసభలు ఏప్రిల్ 15 నుండి 17 వరకు తమిళనాడు రాష్ట్ర నాగపట్నంలో జరిగిన విషయం పాటలకు విధితమే. ఈ మహాసభలో జాతీయ సమితి సభ్యులు గా రైతు సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వంచకు చెందిన ముత్యాల విశ్వనాథం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో ముత్యాల విశ్వనాథంను సీపీఐ, టీడీపీ, కాంగ్రెస్, రైతు సంఘాలు నాయకులు శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కనగాల అనంత రాములు, కాంగ్రెస్ నాయకులు బట్టు మురళి, సీపీఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, చెన్నయ్య, చెరుకూరి శేఖర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి, శెట్టి చేరాలు, బీవీ సత్యనారాయణ జకరయ్య సురేష్ కృష్ణ చెన్నయ్య, సత్యనారాయణ, భీమా నాయక్, బిల్లా రంగయ్య, గేదగాని సత్యనారాయణ, జోగయ్య చారి రవి అల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ కార్యాలయం ఎదుట వి హెచ్ పి నాయకులు ధర్నా




**కొత్తగూడెం కలెక్టరేట్, ఏప్రిల్ 19, ప్రజా జ్యోతి :** బెంగాల్ లో హిందువులపై జరిగిన దాడులు నిరసిస్తూ రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ కమిటీ పిలుపులో భాగంగా శనివారం పాల్వంచలోని స్థానిక కలెక్టరేట్ కార్యాలయం ఎదుట పాల్వంచ విశ్వహిందూ పరిషత్ నాయకులు ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంబంధిత అధికారులకు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వి హెచ్ పి రాష్ట్ర నాయకులు ఓరుగంటి సురేష్ కుమార్ మాట్లాడుతూ హిందువుల పై దాడులు చేస్తున్న జిహాదీయులపై వెంటనే చర్యలు తీసుకొని బెంగాల్ లో రాష్ట్రపతి పాలన విధించాలని ఆయన డిమాండ్ చేశారు. దాడులకు పాల్పడిన బెంగాలీ అల్లరి మూకలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో విహెచ్పి ఉమ్మడి జిల్లా కార్యదర్శి గడిదేసి వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు దారా రమేష్, కార్యదర్శి సీత, సాగర్, లక్ష్మయ్య, మధుసూదనా చారి, మంద వెంకటరమణ, దాసరి మాధవరావు, నిమ్మల చరణ్, సీమకుర్తి సుబ్బారావు, పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పువ్వాడను కలిసిన రావులపల్లి



**భద్రాచలం, ఏప్రిల్ 19, ప్రజాజ్యోతి :** ఉమ్మడి ఖమ్మం జిల్లా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ను భద్రాచలం బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఆయన నివాసంలో పువ్వాడకు పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ సమస్యలపై చర్చించారు.